LV Prasad Eye Institute

పత్రికా ప్రకటన

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైటథాన్ పరుగు**

**టీ-షర్ట్ ఆవిష్కరిస్తున్న ఇనుకుర్తి వేంకటేశ్వరరావు మరియు ఉషా నాగిసెట్టి**

*వైటథాన్ రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) ఉన్న పిల్లలకొరకు అవగాహన పెంచడం*

*మరియు నిధులు సేకరించడానికి ఎల్విపిఇఐ నిర్వహిస్తున్న ఒక లక్ష్య-సంబంధిత పరుగు*

**విశాఖపట్నం, మే 4 2022: ద్రోణాచార్య పురస్కార గ్రహీత, యూత్ ఇండియన్ విమెన్ బాక్సింగ్ జట్టు మరియు సీనియర్ విమెన్ నేషనల్ జట్టు ప్రధాన కోచ్ ఇనుకుర్తి వెంకటేశ్వరరావు మరియు ధ్యాన్ చంద్ పురస్కార గ్రహీత, అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారిణి, ప్రపంచ ఛాంపియన్ సిల్వర్ మెడలిస్ట్ (రెండుసార్లు) మరియు ఎలీట్ ఇండియన్ విమెన్ బాక్సింగ్ జట్టు కోచ్ ఉషా నాగిసెట్టి విశాఖపట్నంలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం నిర్వహిస్తున్న వైటథాన్ పరుగుకొరకు టీ-షర్ట్ ఆవిష్కరిస్తున్నారు. టీ-షర్ట్ ఆవిష్కరణ కార్యక్రమం మే 5వ తేదీన సంస్థలో సాయంత్రం 4.30 – 5.30 మధ్య జరుగుతుంది.**

**వైటథాన్ పరుగు** పిల్లలలో ప్రాణ మరియు దృష్టి హాని కలిగించే కంటి కాన్సర్ – రెటినోబ్లాస్టోమా త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకై అవగాహన కలిగించడానికి మరియు నిధుల సేకరణపై కేంద్రీకరించే **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ** వార్షిక లక్ష్య-సంబంధిత కార్యక్రమం. విశాఖపట్నంలో ఎల్విపిఇఐ వైటథాన్ నిర్వహించడం ఇది మొదటిసారి.

పిల్లల కళ్ళలో తెల్లని ప్రతిబింబం (తెల్లని కాంతి) రెటినోబ్లాస్టోమా అత్యంత సాధారణ లక్షణాలలో ఒకటి. ఈ పరుగుద్వారా, పిల్లల కంటిలో ఒక 'తెల్లని ప్రతిబింబం' ఉన్నట్లు గమనిస్తే, సత్వర వైద్య జోక్యం అవసరమైన కంటి కాన్సర్ లక్షణమని ప్రజలలో అవగాహన పెంచాలని ఎల్విపిఇఐ ఉద్దేశిస్తున్నది. అందుకే ఈ కార్యక్రమానికి 'వైటథాన్' అని పేరుపెట్టారు. ఈ పరుగుద్వారా సేకరించిన నిధులు రెటినోబ్లాస్టోమా ఉన్న పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత చికిత్స అందించడంలో సంస్థకు సహాయపడతాయి.

**వైటథాన్ పరుగు మే 15వ తేదీ, ఆదివారం** విశాఖపట్నం ఆర్కె బీచ్ రోడ్డులోని కాళీమందిర్ వద్ద నిర్వహించబడుతుంది. పరుగులో రెండు శ్రేణులు ఉన్నాయి – 3 కిమీ మరియు 5 కిమీ. ప్రజలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఈ లింకుపై క్లిక్ చేయడంద్వారా వారు నడకకు రిజిస్టర్ చేసుకోవచ్చు:
https://pages.razorpay.com/pl_JFbGlJovG0QgMs/view

**విశాఖపట్నంలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలో ఆక్యులర్ ఆంకాలజిస్ట్ డా ప్రియాంకా వాల్వేకర్** మాట్లాడుతూ, "వైటథాన్ టీ-షర్ట్ ఆవిష్కరణకు గౌరవ అతిథిగా వచ్చినందుకు ఇనుకుర్తి వెంకటేశ్వరరావు మరియు ఉషా నాగిసెట్టిగార్లకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. వారి మద్దతుతో ఈ కార్యక్రమాన్ని మేము విజయవంతం చేయగలమని, సమిష్టిగా ఏ బిడ్డా అవగాహన మరియు చికిత్స

లేకపోవడంవలన కంటి కాన్సరు కారణంగా మరణించకుండా ఉండేటట్లు నిర్ధారించగలమని మేము విశ్వసిస్తున్నాము" అన్నారు.

పిల్లలకు చేసే తప్పనిసరి పరీక్షలలో భాగంగా వివరమైన కంటి పరీక్షలు చేర్చే సమయం వచ్చిందనికూడా డా కపూర్ అన్నారు. ఇతరత్రంగా ఇన్ఫెక్షన్ అని తోసిపుచ్చగల లక్షణాలగురించి తల్లితండ్రులు మరియు డాక్టర్లకు అవగాహన కల్పించాలి. తల్లితండ్రులలో మరియు సమాజమంతటిలోనూ ఈ ప్రాణాపాయ వ్యాధిగురించిన అవగాహన పెంచవలసిన అవసరం ఉన్నది అనికూడా డా వాల్వేకర్ అన్నారు.

వైటథాన్ పరుగుకు వైజాగ్ రన్నర్స్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్- విశాఖపట్నం మద్దతు ఇస్తున్నారు.

**రెటినోబ్లాస్టోమాగురించి అవగాహన కలిగించవలసిన అవసరం:**

- రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) చాలా సాధారణంగా 3 ఏళ్ల వయస్సులోపలి పిల్లలను ప్రభావితం చేస్తుంది (90%)
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంటి కాన్సర్ కేసులలో 20 నుంచి 25% భారతదేశంలో ఉన్నాయి, మరియు ప్రపంచవ్యాప్తంగా 50% కేసులలో వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం మరియు సరిపోని చికిత్స కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు.
- కణితిని త్వరితంగా గుర్తించి, చికిత్స చేస్తే రెటినోబ్లాస్టోమాను నయం చేయవచ్చు; తద్వారా ప్రాణాన్ని, కంటిని, మరియు బిడ్డ చూపును రక్షించవచ్చు.
- గత దశాబ్దంగా, రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరున్న 2000కు పైగా రోగులకు ఎల్విపిఇఐ చికిత్స చేసింది.
- 90% కేసులలో బిడ్డ ప్రాణాన్ని కాపాడటం సాధ్యమయినప్పటికీ, కేవలం 45% కేసులలో మాత్రం చూపును కాపాడగలుగుతున్నాము. దీనికి కారణం కేసును ఆలస్యంగా తీసుకురావడమే.
- అందువలన, పిల్లలలో రెటినోబ్లాస్టోమా సాధారణ లక్షణాలపట్ల అవగాహన కలిగించడం మరియు సకాలంలో వైద్య సంరక్షణ పొందడం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు (ముఖ్యంగా యువ తల్లిదండ్రులు) అవగాహన కల్పించడం చాలా ముఖ్యం.

**నిధుల సేకరణ అవసరం:**

- రెటినోబ్లాస్టోమా చికిత్స ఖరీదైనది మరియు దీర్ఘకాలం కొనసాగుతుంది.
- రోగుల కుటుంబాలలో 60 నుంచి 65% చికిత్స ఖర్చును భరించలేరు.
- ఇటువంటి లక్ష్య సంబంధిత కార్యక్రమాలు మరియు విరాళాలనుంచి సేకరించిన నిధుల కారణంగా ఎల్విపిఇఐ పేద కుటుంబాల పిల్లలకు ఉచిత చికిత్స అందించగలుగుతున్నది.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 262 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

.